**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.11.2017.**

## <u>ల్యాప్‌టాప్ దొంగతనానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్</u>

***అతని వద్దనుండి రూ.30 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్ స్వాధీనం***

మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి, మొగల్‌రాజపురం, అతిది లేడీష్ హాస్టల్‌లోకి రాత్రిసమయంలో ప్రవేసించి హాస్టల్‌లో టేబుల్‌పైన ఉన్నటువంటి ల్యాప్‌టాప్‌ను మరియు నగదును దొంగిలించిన నిందితుడిని ది.09.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచరం మేరకు అతనిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి రూ.30 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, మందడం గ్రామానికి చెందిన గిడ్ల అనీల్‌కుమార్ అలియాస్ నాని (28) విజయవాడ వచ్చి చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుంటూ చెడువ్యవసనాలకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ది.04.11.2017న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొగల్‌రాజపురం, అతిది లేడీస్ హాస్టల్‌లోక్కి రాత్రి సమయంలో ప్రవేసించి హాస్టల్‌లోని టేబుల్‌పైన పెట్టినటు వంటి డెల్ కంపినీ ల్యాప్‌టాప్‌ను మరియు నగదు అనుమానం రాకుండా దొంగిలించినాడు దానిని అమ్ముకుని దానిద్వారా వచ్చే నగదుతో తన వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నాడు.

ఈ నేపథ్యంలో మాచవరం పోలీస్‌స్టేషన్‌లో భాదితురాలు దాసరి సౌమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేర్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో గవర్నర్‌పేట, ఎన్.టి.ఆర్ కాప్లెక్స్ నందు దొంగిలించిన డెల్ ల్యాప్‌టాప్‌ను గిడ్ల అనీల్‌కుమార్ (28) అమ్ముచుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు అతిని ది.09.11.17న అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.30 వేలు విలువ చేసే డెల్ కంపినీ ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --